19 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 225 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలి

- అటెండర్ కాలనీ ఈ పర్యటించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





### ఖమ్మం, సూర్యాపేట జిల్లాల వరప్రదాయనిగా

# మున్నేరు-పాలేరు లింక్ కానెల్

50-60 టీఎంసీల వరద జలాల సద్వినియోగం...

రూ.162.54 కోట్లను మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వం

పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి....

ఎన్నెస్పీ పరిధిలో 1.38 లక్షల ఎకరాలు, పాలేరు ఎగువన 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ





**ఖమ్మం వెలుతురు జనవరి 18:** ఏళ్లుగా బంగాళా ఖాతం పాలవుతున్న మున్నేరు వరద జలాలను ఒడిసిపట్టి లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది. మున్నేరు నుంచి పాలేరుకు గ్రావిటీ ద్వారా నీటిని మళ్లించి బంగారు పంటలు పండించేందుకు వీలుగా కాలువకు రూపకల్పన చేసింది. 4,500 క్యూసెక్కుల నీటి సరఫరా సామర్థ్యంతో నిర్మించనున్న కాలువ నిర్మాణ పనులకు గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఏదులాపురం వద్ద ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కాలువ నిర్మాణానికి రూ.162.54 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది.... వరంగల్ జిల్లా పాకాల చెరువు వరదతో ఏర్పడే మున్నేరు నది ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్, చింతకాని మండలాల మీదుగా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి ఎన్టీఆర్ జిల్లా మున్నలూరు వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద



## మీరు, మీరు చూసుకోండి... మా మంత్రుల జోలికి రావొద్దు

- మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం
- అయోధ్యలా భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తామని హామీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు

## హార్వర్డ్ విద్యార్థిగా రేవంత్ రెడ్డి

ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీలో లీడర్‌షిప్‌పై కోర్స్ చేయనున్న సీఎమ్



## పాముకు కోరల్లో విషం.. విపక్షానికి ఒంటి నిండా విషమే!

- మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి : మంత్రి పొంగులేటి
- 69 శాతం పంచాయతీల స్ఫూర్తితో పట్టణాల్లోనూ పాగా వేద్దాం
- పేదవాడి పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం.. విపక్షాల కారుకూతలు నమ్మొద్దు
- మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం

**ఖమ్మం వెలుతురు జనవరి 18:** "పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.



### దక్షిణాది కుంభమేళా

# మేడారం జాతర

తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది

జాతర నాటికి మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేశాం



**ములుగు వెలుతురు జనవరి 18:** అతిపెద్ద ఆదివాసీ పండుగ మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర కోసం జరిగిన ఏర్పాట్లను ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రివర్గ సహచరులతో కలిసి బస్సులో జంపన్న వాగు సర్కిల్ వరకు ప్రయాణించి, జాతరకు వచ్చే లక్షలాది భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను స్వయంగా

## మేడారంలో కేబినెట్ భేటీ.. మున్సిపల్ ఎన్నికలు, జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక నిర్ణయం



పరిశీలించారు. జాతరకు సంబంధించి పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల అనుసంధానం, డ్రోన్ కెమెరాల వినియోగాన్ని ముఖ్యమంత్రి గారు పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఏఐ (AI) సాంకేతిక పరిజ్ఞానంతో వాటి పనితీరును పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు దాదాపు వెయ్యేళ్ల వీరగాథ, జాతి వారసత్వ సంపదకు సంబంధించిన చరిత్రకు అద్దం పట్టేలా రాతి ప్రాకారాలు, శిలాతోరణాలతో రాష్ట్ర ప్రభుత్వం మేడారం వనదేవతల గద్దెల ప్రాంగణ పునరుద్ధరణ పనులను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. మూలవాసులైన కోయ తెగల ఆచార వ్యవహారాలను కట్టుదిట్టంగా ప్రతిబింబించేలా తీర్చిదిద్దిన



### అంతర్జాతీయ వేడుకలు

# ఘన విజయం

- ప్రజల సహకారంతో కైట్, స్వీట్, హాట్ ఎయిర్ బెలూన్, డ్రోన్ షోలు విజయవంతం
- అధికారులకు అభినందనలు, శుభాకాంక్షలు
- సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు

## నాగోబా జాతర సందర్భంగా ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు

- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్






**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:** పవిత్ర నాగోబా జాతర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ సోదర, సోదరీమణులందరికీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన నాగోబా జాతర తెలంగాణ గిరిజన జీవన తత్వానికి అద్దం పడుతుందని ఆయన పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ జాతర ఆదివాసీ సమాజాన్ని ఐక్యంగా నిలిపే శక్తివంతమైన వారసత్వమని, ప్రకృతి పట్ల గౌరవం, సామాజిక సమానత్వం, సోదరభావాన్ని చాటే మహత్తర పండుగగా ఆయన అభివర్ణించారు. నాగోబా జాతర సందర్భంగా

## ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్స్‌తో క్రీడలు, శారీరక దారుఢ్యానికి కేంద్రంగా హైదరాబాద్

- గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి,
- భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్‌లతో పాటు పాల్గొన్న 1000 మందికి పైగా పౌరులు





**హైదరాబాద్ వెలుతురు జనవరి 18, 2026:** కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాల సహకారంతో జనవరి 18న హైదరాబాద్‌లో నిర్వహించిన 57వ ఎడిషన్ ఫిట్‌నెస్ ఆన్ సండేస్ కార్యక్రమం క్రీడలు, సంస్కృతి, సమాజాన్ని ఒక మరపురాని దృశ్యంగా మిళితం చేస్తూ పండగ వాతావరణాన్ని తలపించింది. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్‌సుఖ్

## మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలి

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 18:**

అదిలాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు ఆదివారం పట్టణంలోని అటెండర్ కాలనీ వాసుల విన్నపం మేరకు కాలనిలో పర్యటించారు కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం హనుమాన్ ఆలయంలో పూజా.కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు అనంతరం కాలనీ ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు కాలనీవాసులు వారి ఇబ్బందులను వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులకు హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ అటెండర్ కాలనీ ఏర్పాటు చేసి 26 ఏళ్ళు అవుతుందన్నారు సరైన లేవట్లేని కారణంగా వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు వాటి పరిష్కారం కోసం ఇప్పటికే కొన్ని పనులు మంజూరు చేశామని టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎక్కడ ఏ అవకాశం వచ్చినా ఆదిలాబాద్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్నిధులు 300 కోట్లు అమృత్ పథకం కింద పనులు జరుగుతున్నాయి అన్నారు మరో 600 కోట్ల రూపాయల ప్రతిపాదనను పంపించడం జరిగిందన్నారు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.. కార్యక్రమంలో బిజెపి నాయకులు ధోని జ్యోతి అజయ్ గంగాధర్ చారి రాజు శివ తదితరులు పాల్గొన్నారు

## హార్వర్డ్ విద్యార్థిగా రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కొత్త రికార్డ్ సృష్టించబోతున్నారు. దేశంలో ప్రస్తుతం పదవిలో ఉన్న ముఖ్యమంత్రులందరిలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ఒక కోర్స్ సర్టిఫికెట్ అందుకోబోతున్న మొదటి ముఖ్యమంత్రిగా ఒక అరుదైన ఘనత సాధించబోతున్నారు. ప్రపంచంలోని నంబర్ వన్ విద్యాసంస్థలలో ఒకటైన హార్వర్డ్ యూనివర్సిటీలోని కెనడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో "లీడర్‌షిప్: 21 సెంచరీ" అనే కోర్స్‌కు హాజరుకాబోతున్నారు. దీనితో, భారతదేశ చరిత్రలో ఒక ఐవీ లీగ్ కార్యక్రమానికి హాజరవుతున్న మొదటి ముఖ్యమంత్రి రేవంతే అవుతారు. ఈ కోర్స్ పేరు – "21వ శతాబ్దంకోసం నాయకత్వం(అస్తవ్యస్తత, సంఘర్షణ, ధైర్యం)". ఈ కోర్స్ కోసం ఆయన ఈ నెల 25 నుంచి 30 వరకు మసాచుసెట్స్‌లోని కెనడీ స్కూల్ క్యాంపస్‌లో ఉండి తరగతులకు హాజరవుతారు. ఐదు ఖండాలనుంచి 20 దేశాల ప్రతినిధులు ఈ కోర్సుకు హాజరు కాబోతున్నారు. వీరితో కలిసి రేవంత్ రెడ్డి తరగతులు, అసైన్‌మెంట్‌లు, హోమ్‌వర్క్‌లు పూర్తి చేసి గ్రూప్ ప్రాజెక్టులు కూడా నిర్వహిస్తారు. ఈ కోర్సుకు ప్రొఫెసర్ టిమ్ ఓ బ్రియాన్ ఛైర్మన్‌గా, ప్రొఫెసర్ కరెన్ మోరిసీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కోర్సులో భాగంగా ప్రతినిధి బృందాలు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలు, కాలాలు, తరాలనుండి కేస్ స్టడీలను విశ్లేషించి, పరిష్కారాలు రూపొందించి తరగతిలో సమర్పిస్తారు. కోర్స్ పూర్తి చేసిన తర్వాత ముఖ్యమంత్రి హార్వర్డ్ యూనివర్సిటీనుంచి సర్టిఫికెట్ పొందనున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం విశేషాలు.. ప్రైవేట్ ఐవి లీగ్ పరిశోధనా విశ్వవిద్యాలయం. మాసాచుసెట్స్‌లోని కేంబ్రిడ్జ్‌లో ఉంది. 1607లో స్థాపించబడింది (418 సంవత్సరాల చరిత్ర). గత 100 సంవత్సరాల్లో 75 సార్లు ప్రపంచంలో నంబర్ 1 విశ్వవిద్యాలయంగా నిలిచింది. విశ్వవిద్యాలయంలో 14 కళాశాలలు ఉన్నాయి: బిజినెస్ (ఎడీూ), లా (నూూ), మెడికల్, గవర్నమెంట్, థియాలజీ శాస్త్రాలకు విడివిడిగా కళాశాలలు కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్ విశేషాలు

1936లో స్థాపించబడింది. 1966లో అధ్యక్షుడు కెన్నెడీ పేరు పెట్టబడింది. గ్రాడ్యుయేట్, మాస్టర్స్ మరియు ఎగ్జిక్యూటివ్ కోర్స్‌లు అందిస్తుంది. 2002: 52% పైగా మహిళా విద్యార్థులు. 2011: 75వ వార్షికోత్సవం / విశ్వవిద్యాలయం 375 సంవత్సరాలు. 2014: పూర్వ విద్యార్థులు, దాతల నుండ్ఫ్ఘ్ ట్రిలియన్ డాలర్లు సేకరించింది. 2026: 100 కంటే ఎక్కువ దేశాలకు చెందిన విద్యార్థులతో, హార్వర్డ్‌లో అత్యధిక అంతర్జాతీయ విద్యార్థులు చదివే కళాశాలలో ఒకటిగా కెన్నెడీ స్కూల్ నిలిచింది.

## పాముకు కోరల్లో విషం.. విపక్షానికి ఒంటి నిండా విషమే!

**ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది!**

అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలి. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**వృథా జలాలకు అడ్డుకట్ట.. సాగుకు భరోసా**

జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు–పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

**కార్యకర్తలే నా బలం..**

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

## నాగోబా జాతర సందర్భంగా ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తమ భక్తిశ్రద్ధలను చాటుకోవడం ఆదివాసీ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. ఈ జాతర సజావుగా, భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరగాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆదివాసీ సంక్షేమం, వారి హక్కులు, సంస్కృతి పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని టీపీసీసీ అధ్యక్షులు గుర్తు చేశారు. గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా విద్య, ఉపాధి, వైద్య, మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పవిత్ర నాగోబా జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ దేవుని ఆశీస్సులతో ఆదివాసీ ప్రజల జీవితాల్లో శాంతి, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని టీపీసీసీ చీఫ్ అభిలషించారు.

## అంతర్జాతీయ వేడుకలు ఘన విజయం

**హైదరాబాద్, వెలుతురు జనవరి 18:**

హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, డ్రోన్ షోలు ప్రజల విస్తృత భాగస్వామ్యం, అధికారుల సమిష్టి కృషితో అత్యంత విజయవంతంగా ముగిశాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన విశేష స్పందన పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ, సహకరించిన ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పర్యాటక శాఖ, పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీతో పాటు ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వారి సమన్వయం, నిబద్ధత వల్లే వేడుకలు సాఫీగా, భద్రంగా జరిగాయని పేర్కొన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చిన కైట్ ఫ్లయర్స్, హాట్ ఎయిర్ బెలూన్ , డ్రోన్ షో నిర్వాహకులు, క్లిక్ ప్రతినిధులతో పాటు ఈ వేడుకల్లో పాలుపంచుకున్న వారికి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాలను ప్రజల వరకు విస్తృతంగా చేరవేసిన మీడియా ప్రతినిధులు, యాజమాన్యాలు, సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్ల సహకారాన్ని కూడా మంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. ఇలాంటి వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక వైభవాన్ని అంతర్జాతీయంగా పరిచయం చేస్తున్నాయని పేర్కొన్న మంత్రి, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తామని, తెలంగాణను దేశ విదేశాల్లో ప్రముఖ పర్యాటక గమ్యంగా నిలపడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఖమ్మం, సుర్యాపేట జిల్లాల వరప్రదాయనిగా మున్నేరు-పాలేరు లింక్ కానెల్

ఆకేరు, బుగ్గ వాగు మున్నేరులో కలుస్తాయి. ఈ రెండు వాగుల కలయికతో మున్నేరులో ప్రతి ఏటా వానా కాలంలో మున్నేరు ప్రవాహం భారీగా ఉంటుంది. తరచూ వరదలతో ఖమ్మం నగరంలోని శివారు ప్రాంతాలు నీట మునుగుతున్నాయి. మున్నేరు నుంచి ఏటా సుమారు 50 నుంచి 60 టీఎంసీలు కృష్ణా నదిలో కలిసి వృథాగా సముద్రం పాలవుతున్నాయి. ఈ నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుకు, పాలేరు ఎగువన ఉన్న ఆయకట్టుకు మళ్లించి దానిని స్థిరీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఆ సంకల్పంలో నుంచి పురుడు పుసుకున్నదే మున్నేరు–పాలేరు లింక్ కెనాల్...

**ముల్కనూర్ చెక్ డ్యాం నుంచి....**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ముల్కనూరు గ్రామం వద్ద మున్నేరు నదిపై ఉన్న ప్రస్తుత చెక్‌డ్యామ్ నుంచి నీటిని మళ్లించి పాలేరు లింక్ కాలువకు తరలిస్తారు. మున్నేరు నది ప్రవాహ స్థాయి పాలేరు లింక్ కాలువ బెడ్ లెవెల్ కంటే సుమారు 4 మీటర్లు ఎక్కువగా ఉంది. ఈ మున్నేరుపాలేరు లింక్ కాలువ పూర్తిగా గ్రావిటీ ఆధారితం. ఈ గ్రావిటీ కాలువ పొడవు 9.600 కిలోమీటర్లు ఉంటుంది. ఈ కాలువ పనులకు ప్రభుత్వం G.O. Rt. No. 98తో 2025, మే 17వ తేదీన రూ.162.54 కోట్లకు పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ కాలువ ప్రవాహ సామర్థ్యం 4,500 క్యూసెక్కులు.

**పథకంతో ప్రయోజనాలు**

మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పూర్తయితే ఖమ్మం జిల్లా పరిధిలో పాలేరు రిజర్వాయర్ దిగువన నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 1.38 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది. ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లోని పాలేరు రిజర్వాయర్ పైభాగంలో ఉన్న 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది. పాలేరు రిజర్వాయర్ ద్వారా భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం (ఐదీవీ60) ద్వారా SRSP దశII (ఖరీఫ్) పరిధిలోని 76,308 ఎకరాల ఆయకట్టుకు అదనపు నీటి సరఫరాకు అవకాశం కలుగుతుంది. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో గ్రామీణ తాగు నీటి సరఫరాకు 4.70 టీఎంసీలు



కేటాయిస్తారు. ఈ పథకం పూర్తయితే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పరిధిలో ప్రభుత్వం చెల్లిస్తున్న విద్యుత్ వ్యయం ప్రతి ఏటా సుమారు రూ.120 కోట్ల మేర తగ్గిపోతుంది. అలాగే పాలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న హైడెల్ ప్లాంట్‌లో 2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధ్యమవుతుంది.

## మీరు, మీరు చూసుకోండి... మా మంత్రుల జోలికి రావొద్దు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి. మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు. అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## దక్షిణాది కుంభమేళా మేడారం జాతర








ప్రాంగణాన్ని ఆసాంతం పరిశీలించారు. దాదాపు 250 కోట్ల రూపాయల వ్యయంతో గత కొంతకాలంగా శరవేగంగా సాగిన పనులను ముఖ్యమంత్రి గారు ఒక్కొక్కటిగా పరిశీలించారు. మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, చరిత్రలో హైదరాబాద్ బయట మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసుకున్న దాఖలలు లేవు, ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం మహోత్సవం. గుడి లేని తల్లులను గుండె నిండా కొలుచుకునే తెలంగాణ అతిపెద్ద గిరిజన జాతర ఇది. కాకతీయుల కత్తికి ఎదురు నిలిచిన ధీరవనితలు సమ్మక్క–సారలమ్మలు దక్షిణాది కుంభమేళా మేడారం జాతర. ఆనాడు ఫిబ్రవరి 6, 2023 న ప్రజా కంతక పాలనను గద్దె దించాలని ఇక్కడి నుంచే పాదయాత్ర ప్రారంభించా.. తల్లుల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మేడారం అభివృద్ధి చేయడం నా అదృష్టంగా భావిస్తున్నా వంద రోజుల్లో రాతి కట్టడాలతో తల్లుల ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని ఆదేశించా జాతర నాటికి మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేశాం ఇది నాకు అరుదైన అవకాశం.. జీవితంలో ఏం చేశామని వెనక్కితిరిగి చూసుకుంటే గిరిజనుల కోసం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని గర్వంగా చెప్పుకుంటా మేడారం అభివృద్ధి చేసి ఫిబ్రవరి 6, 2023 నమొక్కుకున్న మొక్కు తీర్చుకున్నాం మేడారం జంపన్న వాగులో నిరంతరం నీరు పారిస్తాం రామప్ప, లక్నవరం నుంచి జంపన్న వాగుకు నీరు తరలిస్తాం రేపు ఉదయం సమ్మక్క- సారక్క ఆలయాయాన్ని ప్రారంభించుకుని భక్తులకు అంకితం చేస్తాం మేడారం జాతరను కుంభమేళా స్థాయిలో ఘనంగా నిర్వహిస్తాం. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య రంగాలు వైద్యం, విద్యా రంగాలు దేవునిపై నమ్మకం ఎంత ఉంటుందో వైద్యులపై అంత నమ్మకం ఉంటుంది జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా దేశాల్లో నర్సులకు ఎంతో డిమాండ్ ఉంది జపాన్, జర్మనీ, కొరియా వెళ్ళినప్పుడు వారు మన నర్సుల సేవలను కొనియాడారు ఆయా దేశాల్లో నర్సుల సేవలకు ఎంతో డిమాండ్ ఉంది ఆయా దేశాల్లో మీకు అవకాశాలు దక్కేందుకు జపాన్, జర్మనీ, కొరియా భాషలు నేర్పిస్తాం ఏదులాపురం నర్సింగ్ కళాశాలలోనూ ఆయా భాషలు నేర్పిస్తాం మీ సేవల ద్వారా తెలంగాణ, భారత దేశం ప్రతిష్ఠలను మరింత పెంచాలని ఆకాంక్షిస్తున్నా.

## ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్స్‌తో క్రీడలు, శారీరక దారుఢ్యానికి కేంద్రంగా హైదరాబాద్





మాండవీయ మార్గదర్శనంలో డిసెంబర్ 2024లో ప్రారంభించిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా ఎదిగింది. 2 లక్షలకు పైగా ప్రాంతాల్లో 22 లక్షల మంది పౌరుల భాగస్వామ్యాన్ని నమోదు చేసింది. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత 'ఫిట్‌నెస్ కా డోస్, ఆధా ఘంటా రోజ్' స్ఫూర్తిగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఊబకాయంతో పోరాటం, సుస్థిరమైన, తక్కువ–కార్బన్ గల జీవనశైలిని ప్రోత్సహించడం అనే రెండు జాతీయ ప్రాధాన్యాలను ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్తుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి... తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి... బ్యాడ్మింటన్ లెజెండ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత పుల్లెల గోపీచంద్... అర్జున అవార్డు గ్రహీత, షూటర్ ఈషా సింగ్... పారాలింపిక్ కాంస్య పతక విజేత దీప్తి జీవంజీ సహా అనేక మంది ప్రముఖులు, దిగ్గజ క్రీడాకారులు హాజరయ్యాలరు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ డాక్టర్ ఎం. రమేష్ రెడ్డితో పాటు ఫిట్‌నెస్ సందేశాన్ని ముందుకు తీసుకుపోయేందుకు సహకరించిన హైదరాబాద్‌కు చెందిన అనేక మంది అథ్లెట్లు, ఫిట్ ఇండియా అంబాసిడర్లు, ఛాంపియన్లు, సైక్లింగ్ మద్దతుదారులను సత్కరించారు. "నేను మొదటిసారి ఇక్కడికి సైకిల్ తొక్కడానికి వచ్చాను. ఇక్కడ ఫిట్‌నెస్ కార్నివాల్ చూడటం నాకు ఆశ్చర్యంగా ఉంది" అని ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన కొండాపూర్ నివాసి అనుషా రెడ్డి అన్నారు. "యోగా, జుంబా, మార్షల్ ఆర్ట్స్, సంగీతం సహా మరెన్నో అంశాలు హైదరాబాద్ ఫిట్‌నెస్ కోసం ఒక పెద్ద కుటుంబంగా కలిసి వచ్చినట్లు అనిపిస్తోంది" అని ఆమె పేర్కొన్నారు. అనుషా లాగే, 1000 మందికి పైగా పౌరులు గచ్చిబౌలిలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జుంబా, రోప్ స్కిప్పింగ్, యోగా వంటి సరదా ఫిట్‌నెస్ కార్యకలాపాలను ఉత్సాహంగా ఆస్వాదించారు. అలాగే కుడో మార్షల్ ఆర్ట్స్, మల్లఖంబ్ ప్రదర్శనలు కనువిందుగా సాగాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ... రోజువారీ జీవితంలో ఫిట్‌నెస్‌ను అనుసంధానించాల్సిన ప్రాముఖ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. సండేస్ ఆన్ సైకిల్స్ వంటి కార్యక్రమాలు ఆరోగ్యకరమైన, మరింత చురుకైన సమాజాన్ని ప్రోత్సహించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ఎలా ప్రతిబింబిస్తున్నదీ ఆయన వివరించారు. "ఆరోగ్యకరమైన భారత్ మన గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యం. ఫిట్ ఇండియా మిషన్ ద్వారా ఆధునిక జీవనశైలి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను తిప్పికొట్టడానికి మేం కృషి చేస్తున్నాం. మన ఆహారంలో మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం, పర్యావరణ కారకాలు ఈ రోజు ఊబకాయం, మానసిక ఒత్తిడికి దారితీస్తున్నాయి. దీనిని ఎదుర్కోవడం కోసం వంట నూనె వినియోగాన్ని తగ్గించాలని ప్రధానమంత్రి పౌరులకు పిలుపునిచ్చారు. సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేసినప్పటికీ, మునుపటి తరాలను ఆరోగ్యంగా ఉంచిన శారీరక శ్రమను తగ్గించిందని మనం గుర్తుంచుకోవాలి... మనం మన దైనందిన జీవితాల్లో శారీరక శ్రమను తిరిగి అనుసంధానించాలి" అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. "మన దేశానికి గొప్ప బలం యువతే, మన యువత ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యకరమైన భారత్‌ను నిర్మించవచ్చు. బలమైన, ఆరోగ్యవంతులైన యువశక్తి మాత్రమే దేశానికి సమర్థంగా సేవ చేయగలరు. మన అభివృద్ధిని ముందుకు నడిపించగలరు. ఆరోగ్యవంతులైన యువతరం తెలివితేటలు, శక్తి మన దేశ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తాయి. వారి ఆరోగ్యం ద్వారానే దేశానికి సంపన్న భవిష్యత్తును మనం నిర్ధారించగలం" అని ఆయన స్పష్టం చేశారు. పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ... క్రీడా నైపుణ్యంతో పాటు క్రమశిక్షణాయుత జీవనశైలిని నిర్మించడంలో నిరంతర శారీరక శ్రమ పోషించే పాత్రను స్పష్టం చేశారు. "ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అందరి ఉత్సాహాన్ని చూడటం, వివిధ నగరాలకు చెందిన వివిధ వర్గాల ప్రజలంతా కలిసి ఉత్సాహంగా పాల్గొనడం నిజంగా అద్భుతంగా ఉంది. ఇది మన గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ మోదీ, కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కృషి, దార్శనికతకు నిజంగా నిదర్శనమని నేను భావిస్తున్నాను. వారి కోసం మనమంతా ఈ కార్యక్రమానికి కృతజ్ఞులమై ఉండాలని నేను నమ్ముతున్నాను" అని గోపీచంద్ అన్నారు. "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, ఇప్పటివరకు 57 వారాల పాటు దీనిని స్థిరంగా ముందుకు తీసుకెళ్లడానికి, 2 లక్షలకు పైగా ప్రదేశాల్లో... 22 లక్షలకు పైగా ప్రజల భాగస్వామ్యాన్ని సాధించడానికి ఎంతో కృషి అవసరం. మనమంతా కలిసి పనిచేస్తే ఈ సైక్లింగ్ క్రీడ మెరుగుపడటమే కాకుండా వ్యక్తిగత వృద్ధికీ ఇది దోహదపడే అవకాశం ఉందని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు. పారాలింపియన్ దీప్తి జివాంజీ, షూటర్ ఈషా సింగ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగీత ప్రదర్శనలు, తోటివారి ప్రోత్సాహం, జుంబా కూల్‌డౌన్ సెషన్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇంటరాక్టివ్ జోన్‌లు సహా పలు కార్యకలాపాల ఉత్సాహం తోడుగా వందలాది మంది సైక్లిస్టులు నిర్దేశిత మార్గంలో కలిసి సైకిల్ తొక్కుతూ... వేదికకు తిరిగి వచ్చారు. ఫిట్‌నెస్‌ను మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మార్చాలనే ఉద్దేశంతో గౌరవనీయ ప్రధానమంత్రి 2019 ఆగస్టు 29న ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం లక్ష్యం ప్రవర్తనాపరమైన మార్పులను తీసుకురావడం, శారీరకంగా మరింత చురుకైన జీవనశైలి దిశగా ముందుకు సాగడం. ఈ కార్యక్రమంలో దీపికా చలసాని, అనికేత్ సింగ్, చందన జయరామ్, కెనిషా శ్రీవాస్, ఈశ్వర్ బోలేగర్ వంటి ఫిట్ ఇండియా ప్రభావశీలురు, అంబాసిడర్లను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఐపీఎస్ మయాంక్ శ్రీవాస్తవ సత్కరించారు. రాష్ట్ర సైక్లింగ్ ఛాంపియన్లు రవి సాంబారి (రాష్ట్ర సైక్లింగ్ ఛాంపియన్), సంతాన సెల్వన్ (ఫిట్ ఇండియా సైక్లింగ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, హైదరాబాద్ సైకిల్ మేయర్), హైదరాబాద్‌లోని స్టార్ సైక్లింగ్ క్లబ్‌లనూ ఈ సందర్భంగా సత్కరించారు. పిల్లలు, యువత, సీనియర్ సిటిజన్లు, అథ్లెట్లు, వారి కుటుంబాలకు చెందిన 1000 మందికి పైగా పౌరులు పెడల్, స్ట్రెచ్, డ్యాన్స్, సెలబ్రేట్ మూవ్‌మెంట్ కోసం కలిసి వచ్చారు. ఈ కార్యక్రమం పరివర్తన కలిగించేదిగా ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. "పిల్లల కోసం గేమ్ జోన్లు, పెద్దలకు యోగా, అందరి కోసం సంగీతమూ ఉన్నాయి. ఇది ఫిట్‌నెస్‌ను చాలా ఆనందకరమైన కార్యక్రమంగా చూపించింది" అని జూబ్లీ హిల్స్‌కు చెందిన గృహిణి లక్ష్మి వ్యాఖ్యానించారు. ఆమె తన పొరుగువారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాగో భాగ్యనగర్, ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ పోస్టర్ రిలీజ్





**రాజేంద్రనగర్ వెలుతురు జనవరి 18:** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వై శ్రీదర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి కోకన్వీనర్ రాజగోపాల్ రెడ్డి



కోకన్వీనర్ ఆధ్వర్యంలో జాగో భాగ్యనగర్...ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ పోస్టర్ రిలీజ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ శశిధర్, భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి, ఆలే భాస్కర్ ఉపాధ్యక్షులు బద్దం మైపాల్ రెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శశిధర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ , రోహింగ్యా ముస్లిం చొరబాటుదారులను అరెస్టు చేసి తిప్పిపంపాలి భాగ్యనగర హిందూ బంధువులారా! మేల్కొనండి– ముంచుకొస్తున్న ముప్పును గుర్తించండి! మన భాగ్యనగరం మన పూర్వీకుల త్యాగాల ఫలితం మరియు మన సంస్కృతికి నిలయం. ఒకవైపు ఐటీ హబ్ అని, విశ్వనగరం అని మనం మురిసిపోతుంటే, మరోవైపు నిశ్శబ్దంగా మన నగరం ఒక అగ్నిపర్వతంపై కూర్చుంది. మన ఉనికికే ఎసరుపెడుతున్న శక్తులపై గళం ఎత్తాల్సిన సమయం ఆసన్నమైంది.

**సంస్కృతి & ధర్మంపై దాడి:**

దేవాలయాలను ధ్వంసం చేయడం, మన పండుగలపై భౌతిక దాడులకు పాల్పడటం మరియు అక్రమ గోవధతో మన అస్థిత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

**హిందువుగా మన కర్తవ్యం**

మన మౌనమే శత్రువుకు బలం. కులాల పేరుతో విడిపోకుండా 'హిందువు'గా ఒక్కటవ్వండి– ఐక్యత చాటండి'. అక్రమ చొరబాటుదారులకు సహకరిస్తున్న మతోన్మాద శక్తులను గుర్తించి సామాజికంగా బహిష్కరించండి. ది

1980 నాటి సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ స్ఫూర్తిని మళ్ళీ రగిలించి మన పోరాటాన్ని చాటుదాం. ధర్మరక్షణ సభకి రాజేందర్ నగర్ అసెంబ్లీ నుండి డివిజన్ల వారీగా వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు భాగ్యనగర్ గణేశ సమితి రాజేందర్ నగర్ అసెంబ్లీ ఆధ్వర్యంలో హైదర్గూడా డివిజన్ ఉప్పరపల్లి, రాజేందర్ నగర్ లో సమావేశం నిర్వహించుకున్నాము ఈ సమావేశంలో పాల్గొన్న వారు ఆనంద్ గుప్తా. సంజయ్,మల్లారెడ్డి ,కొమురయ్య ,మలేషియాదవ్, ఎస్ మల్లారెడ్డి బైద్య శ్రీధర్, చంద్రయ్య, వెంకటేష్ ,వినయ్ రెడ్డి మహేష్ యాదవ్,కాడం సుధాకర్ ,విజయ్,ఏ చూరి రాజశేఖర్,శ్రీకాంత్ రెడ్డి పవన్,అభినయ్ గౌడ్ తిరుమలేష్,వంశీ, రాజ మహేష్ ,కరుణాకర్ గణేష్ ,ప్రవీణ్,వేణు. మరియు భాగ్యనగర్ గణేష్ చూసమితి రాజేందర్ నగర్ సమితి సభ్యులు పాల్గొన్నారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్. శశిధర్, ఆలే భాస్కర్, బద్దం మహిపాల్ రెడ్డి మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మరియు రాజేందర్ నగర్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచస్థాయికి చాటిన మహనీయుడు ఎన్టీఆర్

**- ఎన్టీఆర్ వర్ధంతిని తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ దినంగా పాటించాలి**

**- టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్**



**వెలుతురు, అంబర్ పేట జనవరి 18 :**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ కొనియా డారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి, నటసార్వ భౌమ స్వర్గీయ నంద మూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా నగరంలో జరిగిన వేడుకల్లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దశరథ్ మాట్లాడు తూ..నందమూరి తారకరామా రావు టీడీపీని స్థాపించి దేశ రాజకీయా ల్లో తెలుగు వారికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. సమాజంలో సామాజిక న్యాయానికి పునాది వేసి, అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని స్పష్టం చేశారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రగతి ని మార్చాయని, ఆయన ఆశయాలు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.అలాంటి గొప్ప నాయకుడి వర్ధంతిని తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ దినంగా పాటించాలని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మధుసూదన్, శ్రీరాములు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని బహిరంగంగా పిలుపు ఇవ్వడమే దుర్మార్గమైన చర్య

**- భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 18:** రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని బహిరంగంగా పిలుపునిచ్చాడు దుర్మార్గమైన చర్య భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ సాక్షాత్తు ముఖ్యమంత్రి, హోంమంత్రి హోదాలో ఉండి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బ తీస్తున్నాడు. నేరాన్ని ప్రోత్సహిస్తున్నాడు శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది? ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నాడు? రాజకీయంగా ఎదుర్కోలేక, భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి పిలుపునివ్వడం రేవంత్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనం ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.

## ఆకట్టుకున్న... నవ్వుల నజరానా.. 'హాస్యాల విందు'

**వెలుతురు, హైదరాబాద్ కల్చరల్ జనవరి 18 :**



హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో నవ్వుల నజరానా.. 'హాస్యాల వారి విందు' శీర్షికన చిక్కడపల్లిలోని అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించిన కామెడీ స్కిట్స్ ఆకట్టుకున్నాయి. ప్రముఖ సినీ రచయిత, దర్శకులు జంధ్యాల జయంతి సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు. హాస్యనటులు ఎంవీ సుబ్రమణ్యం (ఫ్రెండ్స్ కామెడీ క్లబ్), మోహన కృష్ణ, శారదా, జ్యోతి, నండూరి సుందరి, నాగమణి, అన్నపూర్ణ, ఏఎస్ఆర్ మూర్తి కుటుంబరావు, ఆర్.వీ. రమణ తదితరులు వివిధ కామెడీ స్కి ట్స్ ప్రదర్శించి నవ్వులు పూయించారు. యువకళా వాహిని లంకా లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పాల కుర్తి మధు సూదనరావు ముఖ్య అతిథి గా హాజరై కళాకారులను సత్కరించి, అభినందించారు. అనంతరం సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ.. మనుషులు ఒత్తిడితో హాస్యానికి దూరం ఐపోతున్న నేటి తరుణం లో కాసేపు వారిని నవ్వించటమే తమ సంస్థ లక్ష్యం అని చెప్పారు. గత 5 సంవత్సరాలుగా క్లబ్ ద్వారా కార్యక్ర మాలు చేస్తున్నామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. సభకు ముందు లక్ష్మీ వైష్ణవి ప్రజ్ఞ సంప్రదాయ నాట్యం చేశారు. ఎల్ ఎస్ఆర్ కే మూర్తి కుటుంబ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలిపిన రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేష్




**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 18:** ఇబ్రహీంపట్నం తపస్ రాష్ట్ర శాఖ కమిటీలలో రంగారెడ్డి జిల్లా నుండి 8 మందికి సభ్యులకు వివిధ బాధ్యతలలో ప్రాతినిధ్యం కల్పించినందుకు తపస్ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శులు ఒడ్నాల రాజశేఖర తెల్కపల్లి పెంటయ్యా గార్లకు తపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి కానుగంటి హనుమంతరావు కి మరి రాష్ట్ర ఎన్నికల కమిటీ బాధ్యులు పాలేటి వెంకట్రావు గారికి తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు పూజరి రమేశ లు జిల్లా శాఖ పక్షాన ధన్య వాదాలు తెలిపారు రంగారెడ్డి జిల్లా నుండి తపస్ రాష్ట్ర కార్యవర్గంలో బాధ్యతలు స్వీకరించిన సభ్యులు వరుసగా1 విద్యావతి 2 శ్రీహరి కృష్ణ 3 శ్రీనివాస్ రెడ్డి 4 లలిత 5సురధీర్6 యుగంధర్ రెడ్డి 7మహేశ్ కుమార్ 8 రాజి రెడ్డి గార్ల కు కూడ జిల్లా శాఖ పక్షాన పేరు పేరునా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా నూతనంగా తపస్ రాష్ట్ర కమిటీలో బాధ్యతలు స్వీకరించిన సభ్యులు మాట్లాడుతూ రంగా రెడ్డి జిల్లాలో సంఘ విస్త రణకువిద్య రంగా మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు

## రామంతపూర్‌లో అమావాస్య అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్ గుప్తా





**ఉప్పల్ నియోజవర్గం జనవరి 18 వెలుతురు:** ఉప్పల్ నియోజవర్గం రామంతపూర్‌లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మౌని అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,అన్నదానం మహాదానం అని పెద్దలు చెప్పారు. అన్నం మనిషి జీవనానికి ఆధారం.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే వారికి జీవశక్తిని అందించినట్లే. మన వద్ద ఉన్నదానిలో కొంత భాగాన్ని ఆకలితో ఉన్నవారికి పంచడమే నిజమైన భగవంతుని సేవ అని అన్నారు. అన్నదానం వంటి పుణ్యకార్యాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని, మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 65వ నెల అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా సంబు పాండయ్య, జీఎస్ కొత్తపల్లి రమేష్, ట్రెజరర్ బోనగిరి శ్రవణ్ కుమార్, ఆకారపు అరుణ్ కుమార్, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, బుల్లెట్ అశోక్, పోల వెంకటేశ్వర్లు విశ్వనాథ, మంజునాథ్, పోకల సత్యనారాయణ, దొడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 18**

విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఆదివారం నాడు కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సి సి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. గత పదేళ్ల పాలనపై విమర్శలు గుప్పించారు. ?గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ మరియు పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి శూన్యం గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని మరియు ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు.

కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు



ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతామని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.

## జనసేన పార్టీలో ఆశవాహుల జోరు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 18**

కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీకి రోజురోజుకి ఆశావాహుల సంఖ్య పెరుగుతుంది ఒక్కోవార్డు నుండి ముగ్గురుని నలుగురు అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే అమరావతికి చేరుకొని జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి పోటీ చేసే అభ్యర్థులు టికెట్ ల కోసం వెళ్లినట్లు సమాచారం దాదాపు 15 మంది ఆశావాహులు వెళ్ళినట్లు సమాచారం గతంలో వీరు చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో ఉన్నట్లు సమాచారం వీరందరినీ చిరంజీవి ప్రజా సేవ సమితి మెదక్ జిల్లా రామాయంపేట కుచెందిన సీనియర్ అభిమాని వీరిని పవన్ కళ్యాణ్ దగ్గరికి తీసుకెళ్లినట్లు సమాచారం.




## తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**- బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, జనవరి 18 వెలుతురు:** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన మహానేత ఎన్టీఆర్ అని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు, రాజకీయాల్లో నెలకొల్పిన విలువలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోమ శేఖర్ రెడ్డి, డాక్టర్ ఏ.ఎస్. రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, పార్టీ నాయకులు బాల రాజు, మనెమ్మ, రహీం, సతమ్మ, రమేశ్‌తో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**- హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలల అర్పణ**



**కాప్రా, జనవరి 18 (వెలుతురు):** తెలుగు ప్రజల హృదయ, నటరత్న, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలుగు జాతిలో ఆత్మగౌరవ భావాన్ని పెంపొందించడమే కాకుండా రాజకీయంగా అట్టడుగు వర్గాలకు గుర్తింపు తీసుకువచ్చిన మహానేత ఎన్టీఆర్ అని ఆయన కొనియాడారు.ఈ నివాళుల కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి, బ్రహ్మచారి, తిమ్మారెడ్డి, వీరభద్రరావు, ప్రసాద్, సాంబ, సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని మాట మార్చిన రాష్ట్ర ప్రభుత్వం

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 18:**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించనని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేడు మాట తప్పి బీసీలను మరో మారు మోసం చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మొత్తం 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు గాను బీసీలకు కేవలం 38 స్థానాలే కేటాయించారనీ, 42 శాతం కేటాయిస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం ఇప్పుడు 31% కేటాయించిందన్నారు, ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ఉంటే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు దక్కేవని అన్నారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీ లలో 2704 కౌన్సిలర్లు కార్పొరేటర్ల ఎన్నికలు జరుగుతుంటే ఇందులో బీసీలకు కేవలం 763 మాత్రమే రిజర్వు చేశారని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 1150 మందికి అవకాశం ఉండేదన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు ఈనెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు బంటు సైదులు దోనేటి శేఖర్ సలార్ తదితరులు పాల్గొన్నారూ.

## మద్యం షాపుల సమయపాలన విషయంలో నియంత్రణ విషయంలో వెనక్కి తగ్గేదే లేదు

**- మీ వ్యాపారం కోసం ప్రజల ఆరోగ్యాలు పాడు చేయొద్దు**

**- నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెంచుతాం**

**- ఉదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ మైండ్ సెట్ ను మార్చుకోవాలి**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జనవరి 18:**
మునుగోడు నియోజకవర్గంలో కొనసాగుతున్న మద్యం షాపుల సమయపాలన లో మార్పు ఉండదని మరోమారు స్పష్టం చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలవడానికి వచ్చిన కొంతమంది మద్యం వ్యాపారులతో మద్యం షాపుల సమయపాలన పై మధ్య నియంత్రణపై వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు.. మీ వ్యాపారాల కోసం ప్రజల ఆరోగ్యాలు పాడుచేయొద్దని, ఉదయం నుండి మద్యం తాగే విధానానికి స్వస్తి పలికేలా మద్యం వ్యాపారులు తమ మైండ్ సెట్ మార్చుకోవాలని హితవు పలికారు.. మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల విషయంలో తాను తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదన్నారు.. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే వైన్ షాపులు తెరుచుకోవాలని 6 గంటల తర్వాతే పర్మిట్ రూముల్లో అనుమతి ఉండాలని అన్నారు.. అవసరమైతే నియోజకవర్గంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఇంకా పెంచుతామని, ఉదయమంతా పనిచేసుకొని సాయంత్రం పూట మాత్రమే తాగేలా మార్పు తీసుకొస్తున్నామన్నారు... మద్యం విషయంలో తాము తీసుకొస్తున్న ఈ మార్పుకు ఇతర నియోజకవర్గాల నుండి మంచి నిర్ణయం అవలంబిస్తున్నారని ఫోన్లు వస్తున్నాయని తెలిపారు.. మద్యం విచ్చలవిడిగా లభ్యం అవ్వడం వల్ల పనులు మానేసుకొని అదేపనిగా తాగుతూ చనిపోతున్న వాళ్ళ సంఖ్య పెరుగుతుందని, యువత మద్యానికి బానిసై పెడదొవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. యువత ఆలోచనలు మద్యం వైపు నుండి తమ వ్యక్తిగత అభివృద్ధి వైపు మళ్లిస్తూ గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ నెలకొల్పడానికే ఈ ప్రయత్నం అన్నారు.. ఎట్టి పరిస్థితులలో మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపుల సమయపాలనలోనూ మద్యం నియంత్రణ విషయంలోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.

## రేఖ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి



**అడివెంల వెలుతురు జనవరి 18:**
సంక్రాంతి సందర్భంగా అడివెంల గ్రామంలో జరిగిన కబడ్డీ పోటీల్లో విజయం సాధించి నా బహుమతి గెలుచుకున్న క్రీడాకారులందరికీ రేఖా చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక అభినందనలు. మీ కష్టపడి సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణం. ఇలాగే మరిన్ని విజయాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ లిరేఖ బోయలపల్లి డైరెక్టర్ మడ్డి పద్మ గ్రామ సర్పంచ్ కలకోట్ల శైలేందర్ పేరెల్లి ఉపేందర్ వజ్జె రవి తాడూరి గట్టయ్య బోయిళ్ల తిరుమల్ బొౖర.శైలేందర్ పాల్గొన్నారు మీ భవిష్యత్తు ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం



# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**- రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**

**- హుస్నాబాద్ పట్టణంలో రెండవ విడతలో 372 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు పంపిణీ**

**- మున్సిపాలిటీ పరిధిలో మహిళా సంఘాలకు కోటి 13 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు చెక్కు పంపిణీ**

**- 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు**

**- మైనార్టీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి కుట్టు మిషన్ ల పంపిణీ**

**- పట్టణంలో నీటి పన్ను, ఇంటి పన్ను పై సమీక్ష చేస్తాం**

**- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తాం - మంత్రి పొన్నం ప్రభాకర్**





**హుస్నాబాద్ వెలుతురు జనవరి 18:**
హుస్నాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందుంచుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు 372 మంది ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలు అందజేశారు. 3520 మందికి మహిళా సంఘాల నుండి కోటి 13 లక్షల రూపాయలు వడ్డీలేని రుణాలు చెక్కును అందజేశారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కరీంనగర్ , సిద్దిపేట, హనుమకొండ, జనగాం జిల్లాలకు మధ్యలో ఉన్న హుస్నాబాద్ ను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మొదటి విడత లో మంజూరైన 171 ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు పూర్తవుతున్నాయని తెలిపారు. ఇల్లు రాని వారు అప్లికేషన్ పెట్టుకోవాలనీ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి నియోజవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని తెలిపారు. ఇల్లు మంజూరు అయిన వారు రేపటి నుండే ఇల్లు ముహూర్తం చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఇల్లు కట్టుకునే వారికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా ఇస్తున్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ అందిస్తున్నామని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చడానికి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసినట్లు తెలిపారు. దానిని వినియోగించాలని ప్లాస్టిక్ వాడితే కాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయని తెలిపారు. హుస్నాబాద్ లో 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని , పీజీ కాలేజీ వస్తుందని తెలిపారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని , అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కళాశాల తెచ్చామని, కోహెడ మండలం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం జరుగుతుందని వెల్లడించారు. గత 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధి రెండు ఏళ్లలో చేసి చూపించామని పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ సస్య శ్యామలం చేస్తామన్నారు. హుస్నాబాద్ లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తామని తెలిపారు. హుస్నాబాద్ కి రింగ్ రోడ్డు మంజూరు చేయాలని ఇటీవల హుస్నాబాద్ సభలో ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకుపోయేలా వుని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయంలో 57 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మైనార్టీ మహిళలు చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి 50 వేల రూపాయల వరకు బ్యాంకు లోన్ అందిస్తుందని తెలిపారు. ఇతర ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసేలా కార్యాచరణ తీసుకుంటామని తెలిపారు. హుస్నాబాద్ లో నల్ల పన్ను,ఇంటి పన్ను ఇబ్బందులు లేకుండా సమీక్ష నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గతంలో హుస్నాబాద్ ను బలవతంగా సిద్దిపేట జిల్లాలో చేర్చారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా హుస్నాబాద్ ను కరీంనగర్ జిల్లాలో కలుపుతామని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే వారికి టికెట్ కేటాయిస్తామని వారికి స్థానిక సర్వే తో పాటు రాష్ట్ర సర్వే ఆదరంగా పార్టీ నిర్ణయం మేరకు చైర్మన్ ఎంపిక ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు వార్డుల్లో తిరగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.హైమవతి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, డిఆర్డీవో జయదేవ్ ఆర్య, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్, ఇతర ముఖ్య నేతలు , అధికారులు పాల్గొన్నారు

## కామారెడ్డి ఎం ఎల్ ఏ ధ్యాస ప్రోటో కాల్ పైనే నా ధ్యాస అభివృద్ధి పైనే

**- ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ**

**- కామారెడ్డి అభివృద్ధికి నా తుదిశ్వాస వరకు పాటుపడతా: షబ్బీర్ అలీ**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి. (వెలుతురు) జనవరి 18**
కామారెడ్డి ఎమ్మెల్యే ధ్యాస ప్రోటో కాల్ పైనే నా ధ్యాస నా ధ్యాస అభివృద్ధి పైనే అని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం గతంలోనే 120 కిలోమీటర్ల దూరం నుండి గోదావరి జలాలను తీసుకువచ్చాను. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసి మళ్లీ కామారెడ్డికి నీటి కష్టాలు తెచ్చింది అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో రూ. 1.35 కోట్లతో సీసీ రోడ్లు, పార్కు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డికి 25 ఏళ్ల వరకు నీటి కష్టాలు రాకుండా నేను ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమృత్ పథకం కింద రూ. 200 కోట్లు మంజూరు చేయించామని, దీనివల్ల రాబోయే 25 ఏళ్ల వరకు కామారెడ్డి పట్టణానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ పేరు కోసం పనిచేయలేదని, ప్రజల కష్టాలు తీర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రోటోకాల్ రాజకీయాలపై విమర్శలుస్థానిక ఎమ్మెల్యే రమణారెడ్డిపై షబ్బీర్ అలీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గడిచిన రెండేళ్లుగా ఎమ్మెల్యే సహకారం కోసం వేచి చూశాను. కానీ ఆయనకు అభివృద్ధి కంటే ప్రోటోకాల్‌పైనే ఎక్కువ ధ్యాస ఉందనీ అభివృద్ధి జరుగుతున్న చోట 14 గ్రామాలపై విజిలెన్స్ విచారణకు ఫిర్యాదు చేయడం ఆయన వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. అధికారులు శంకుస్థాపనల కోసం సమయం అడిగితే మహారాష్ట్ర, ఢిల్లీలో ఉన్నానని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కొడంగల్‌తో సమానంగా నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఆయన నియోజకవర్గం కొడంగల్‌కు ఇచ్చే నిధుల్లో సగం అయినా కామారెడ్డికి ఇవ్వాలని కోరానని, దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి కొడంగల్‌తో సమానంగా నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని షబ్బీర్ అలీ వెల్లడించారు. ప్రస్తుత అభివృద్ధి పనుల వివరాలు: ఇందిరా గాంధీ స్టేడియం: రూ. 9 కోట్లతో ఆధునీకరణ. వార్డుల అభివృద్ధి పట్టణంలోని ప్రతి వార్డుకు రూ. 50 లక్షల చొప్పున మొత్తం రూ. 26 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల నిర్మాణం. 15వ వార్డు రూ. 1.35 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పనులు. ఈరోజు ప్రారంభించామన్నారు అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టండి ఇక్కడ ప్రజలు మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించారు, ప్రస్తుత సీఎంను మూడో స్థానంలో నిలిపారు. కానీ అభివృద్ధి మాత్రం ఆగదు. శిలాఫలకాలు వేయనివ్వకపోయినా, అడ్డంకులు సృష్టించినా కామారెడ్డిని అభివృద్ధి చేసి తీరుతా అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ ఇన్‌ఛార్జ్ పదవిలో ఉన్నప్పటికీ, తన సొంత గడ్డ అయిన కామారెడ్డి అభివృద్ధి కోసం నిరంతరం తాపత్రయపడతానని షబ్బీర్ అలీ పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో టి పి సి సి సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు. అయిరేని సందీప్. లోయపల్లి నర్సింగ్ రావు. బీబీపేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుతారి రమేష్. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూరేళ్ళ త్యాగాల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి**



**చౌటుప్పల్ వెలుతురు జనవరి 18:**
భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 వసంతాల ముగింపు సందర్భంగా ఖమ్మం లో జరిగే భారీ బహిరంగసభ కు చౌటుప్పల్ నుండి సిపిఐ, ఏఐటియుసి నాయకులు తరలివెళ్లారు. చౌటుప్పల్ లో మాజీ ఎంపీ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాల ముగింపు సభకు చౌటుప్పల్ నుండి సిపిఐ శ్రేణులు తరలి వెళ్లడం జరిగిందని, ఖమ్మం లో జరిగే సభ భవిష్యత్ కమ్యూనిస్ట్ పోరాటాలకు ఒక మార్గానిర్దేశం చేసేలా ఉండబోతుందని అన్నారు. నూరేళ్ళ చరిత్రలో సిపిఐ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, వేలాది మంది అమరుల్ని ఈ దేశం కోసం అర్పించిన చరిత్ర ఉందని తెలిపారు,అమరవీరుల త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పురపాలిక కమిటీ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, కాకి పాండు, ఎూా రహమాన్, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, కడవేరు కౌసల్య, దాసరి మనోహర్, గుండెబోయిన భాస్కర్, దాసరి కృష్ణ, గంగనబోయిన నర్సింహా, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలు

**- చికిత్స నిమిత్తము నల్లగొండ హాస్పటల్ కు తరలింపు**

**- వీరి కుటుంబాన్ని ప్రభుత్వమే అనుకోవాలనీ**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18:**
కోమ్మాయిగూడెం గ్రామానికి చెందిన వీరమల్ల శంకరయ్య తండ్రి పాపయ్య వృత్తిలో భాగంగా శనివారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కుతుండగా మధ్యలో కాలు జారీ కింద పడటం తో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమాచారం అందుకున్న చుట్టుపక్కల వారు హుటాహుటిన రామన్నపేట ఏరియాఆస్పత్రికి తరలించ గా తీవ్ర గాయాలు అయినందునా నల్లగొండ హాస్పటల్ కు తరలించడం జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నది. కానీ ఇంటికి పెద్ద దిక్కు అయిన గీత కార్మికుడు, రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం రోడ్డున పడింది. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# ప్రాచీన శివరామ ఆలయంలో భక్తిశ్రద్ధలతో చల్లంగి అమావాస్య పర్వదినం రోజున పూజలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరియు సర్పంచ్ పాలకూరి రమాదేవి నర్సింహ**





**మునుగోడు జనవరి 18( వెలుతురు):**
మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన ప్రాచీన శివరామ ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మారుమోగింది. శివస్వాములతో కలిసి ప్రత్యేక పూజలు ప్రస్తుతం శివమాల ధారణలో ఉన్న స్వాములు ఆలయంలో ప్రత్యేక దీక్షా నియమాలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మునుగోడు శాసభ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు నూతన సర్పంచ్ పాలకూరి రమాదేవి నర్సింహ ఆలయాన్ని సందర్శించి, శివస్వాములతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వాములకు భిక్షా కార్యక్రమం మరియు ఇతర సేవల్లో పాలుపంచుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ.. "ప్రాచీన శివరామ ఆలయం మన గ్రామ ఆధ్యాత్మిక సంపద అని, అమావాస్య రోజు పూజల్లో శివస్వాములతో కలిసి పాల్గొనడం అదృష్టమని" పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆ పరమశివుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**మునుగోడు, జనవరి 18 (వెలుతురు):**
ప్రభుత్వ ఆసుపత్రులలో ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇప్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఔట్సోర్సింగ్ 104 ఉద్యోగులు కలిసి వినతి పత్రం ఇచ్చారు. 9 నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబం గడవక అప్పులపాలవుతున్నామని, మరికొందరు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్డిహెచ్ఎస్ 104 ఉద్యోగులుగా 18 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రజలకు వైద్య, ఆరోగ్య శాఖలో సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పెండింగ్ లో ఉన్న తమ వేతనాలు విడుదల చేయించాలని వారు కోరారు. స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి, వేతనాలు విడుదల అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం వచ్చిన వారిలో 104 ఎఫ్డిహెచ్ఎస్ ఫార్మసిస్టు యాదగిరి, శ్రవణ్ కుమార్, సురేష్ కుమార్, అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిరు సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18:**
ఎంప్లాయిస్ అసోసియేషన్ నీర్నెముల వారి ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి , ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్, పాలకవర్గానికి ఆదివారం రోజున గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మన గ్రామ వాస్తవ్యులు బండ జగన్ మోహన్ రెడ్డి, కూతురు బండ సౌమ్య ల్యాబ్ టెక్నీషియన్‌గా , ఎంబీబీఎస్ పూర్తి చేసిన తిరుగుడు మమత, మల్లికార్జున్ కూతురు తిరుగుడు సాయి హర్షిత, ముత్యాల లింగయ్య రాణి కూతురు ముత్యాల దివ్య, నెర్లకంటి యాదయ్య కూతురు నెర్లకంటి అఖిలను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువత చెడు అలవాట్లు వైపు వెళ్లకుండ సన్మార్గంలో నడవాలని, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్న ఊరికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధిలో మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుర్వి శ్రీనివాస్, తిరుగుడు మల్లికార్జున్, నోముల నరసింహ, గంగుల రామ్ రెడ్డి, నాగటి సోములు, నాగటి స్వామి, నోముల రాజశేఖర్, ముత్యాల మధు, ముత్యాల నవ్య తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు

**- రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పండ్లు పంపిణీ.**

**- మండల అధ్యక్షుడు ఎం ఫజల్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18:**
విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామన్నపేట పట్టణంలో ఏరియా హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి రామన్నపేట మండల నాయకులు ఎం ఫజల్, బత్తుల సత్తయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు లభించాయన్నారు. ఎస్సీ , ఎస్టీ,బీసీ,మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే ,తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం,మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం. ఫజల్, బత్తుల సత్తయ్య, పోచబోయిన మల్లేశం, ఉప్పల ప్రభాకర్, ఉప్పల సత్యనారాయణ, గంజి వీరయ్య, కట్ట మహేందర్, ఎండి సువియాన్, లింగస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిదాన పెల్లి గ్రామంలో నూతన బిజెపి జెండా ఆవిష్కరణ

**- ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు.**

**- రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18:**
మండలంలోని నిధానపెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్ల విచ్చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీ గ్రామాలలో ప్రజలు ఆదరిస్తున్నారని ప్రతి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయని ఈరోజు గ్రామ పంచాయతీలకు నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం నేరుగా గ్రామ పంచాయతీ అకౌంట్లోనే వేయడం జరుగుతుంది. అలాగే మన రాష్ట్రంలో కూడా ఎన్నో మౌలిక వసతులు రోడ్లు కాలువలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కటి నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లనే అభివృద్ధి చెందుతుంది. అని రాబోయే రోజులలో తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపిని అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు దోగుపర్తి సుభాష్, ఏలే చంద్రశేఖర్, మాదురి ప్రభాకర్ రావు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, పల్లపు దుర్గయ్య, రాపోలు రమేష్. మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, కార్యదర్శులు గన్నేబోయిన మధు, రేపాక లింగస్వామి, బాత్క నరేష్, శనగొండ మల్లికార్జున చారి, మద్దెలపూరి ఐలయ్య, భువనగిరి వెంకటేష్, పోసబోయిన మాధవ్, చల్ల కార్తీక్ రెడ్డి, నడిగోటి సురేష్. బూతు అధ్యక్షులు శివాజీ పండుగ అశోక్, ఆగు లింగస్వామి, సల్ల లాలయ్య, సల్ల సైదులు, గజ్జి వెంకటేష్, కొండ నవీన్, కొండ గౌతం. మరియు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకై అవగాహనా ర్యాలీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 18:**
పట్టణ కేంద్రంలో వినూత్నంగా ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు విషయమై పట్టణంలోని అన్ని వర్గాల వారికి అవగాహన గురించి ఆదివారం యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉదయం పాత బస్టాండులోని శ్రీ చెన్నకేశవ ఆలయ ప్రాంగణం నుండి సుభాష్ సెంటర్ వరకు పాదయాత్రగా బయలుదేరి పట్టణ కేంద్రం రహదారి మార్గం గుండా శివాజీ మహారాజ్ కి జై అనే నినాదాలతో గర్జించుకుంటూ దిగ్విజయంగా శివాజీ విగ్రహ అవగాహనా ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత భారీ ఎత్తున తరలివచ్చి ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర సుభాష్ సెంటర్ కు చేరుకున్న అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న ఫిబ్రవరి నెల 19వ తారీఖు వరకు శివాజీ మహారాజ్ విగ్రహానికి సంబంధించిన శంకుస్థాపన పనులను ప్రారంభించుకొని, జూన్ నెలలో శివాజీ మహారాజ్ పట్టాభిషేకం కార్యక్రమ సమయానికి విగ్రహ స్థాపన ఏర్పాట్లను పూర్తిచేసుకుని అదే రోజున పట్టాభిషేక వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నామని, అందుకోసం హిందూ బంధువులందరూ తమ సహకారంను అందించి ఈ వినూత్న గొప్పకార్యానికి తమ వంతుగా ప్రోత్సాహకాన్ని అందించాలని వారు కోరారు.అందరూ కూడా తమ సొంత పని అనుకుని స్వతహాగా ముందుకు వచ్చి ఈ కార్యం లో పాల్గొనాలని మరియు ప్రతి ఒక్కరి సలహాలను సూచనలను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ధర్మబద్ధంగా హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి, పాలించిన వ్యక్తిని కీర్తించడం అనే అవకాశం తమకు రావడం గొప్ప వరమని యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాటి ప్రభుత్వం పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధి కి నిధులు ఇవ్వలేదు

**- ఒక్క రాజీనామా తో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చింది**

**- నా రాజీనామా ఫలితమే చండూరు లో అభివృద్ధి పనులు**

**- అభివృద్ధికే నా మొదటి ప్రాధాన్యత, నన్ను గెలిపించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం ఎక్కడివరకైనా వెళ్తా**

**- చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**చండూరు వెలుతురు జనవరి 18:**
చండూరు మున్సిపాలిటీలో 30 కోట్ల వ్యయంతో నిర్మించిన మెయిన్ రోడ్డు( సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు) అభివృద్ధి పనులతో పాటు సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్

ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం వచ్చింది నా రాజీనామా వల్లే అభివృద్ధి మునుగోడు ప్రజలు నాపై నమ్మకం తో నన్ను గెలిపించారు పదవి లో ఉండి కొట్లాడితే అభివృద్ధి కి నిధులు ఇవ్వలేదు ఒక్క రాజీనామా తో ప్రభుత్వం మునుగోడు ప్రజల కాళ్ళ దగ్గరకి వచ్చింది. 2018 ఎన్నికల్లో మొదటసారి నన్ను అసెంబ్లీ పంపించారో అప్పటి నుండి మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం పాటు పడుతున్న



మునుగోడు ప్రజలతో నాకు అవినాబావ సంబంధం వుంది. చండూర్ చరిత్రలో నిలిచిపోయే రోడ్డు ఇది.100 పడకల అస్సుపత్రి కట్టిస్తాం చండూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి ఇంకా చేయాల్సి వుంది ఇంకా మూడు సంవత్సరాల కాలం వుంది. చేయాల్సిన అభివృద్ధి చాలా వుంది. హైదరాబాద్ తరహాలో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాను. కాంట్రాక్టర్ బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు లేవు, మునుగోడు బిల్లులు ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని ముఖ్యమంత్రి చెప్పాను నాకు పదవి మీద వ్యామోహం లేదు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తాను ఇంకా మూడేళ్ళ సమయం వుంది మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందాం



**చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించి, పట్టణం లో ర్యాలి నిర్వహించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

# విజేతలకు బహుమతుల ప్రధానం



**మునుగోడు, జనవరి 18 (వెలుతురు):**
సంక్రాంతి పండగను పురస్కరించుకొని నాలుగు రోజుల పాటు జరిగిన మునుగోడు టౌన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు స్పాన్సర్ లు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ,పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,ఐతగోని విజయ్, వార్డ్ మెంబర్లు పందుల రంజిత్,పందుల రాజేష్ లు బహుమతులు అందజేశారు.విజేత విఐపి జట్టుకు రూ.20,000 నగదు, ట్రోఫీని,రన్నరఫ్ ఎం సి సి జట్టుకు రూ.10,000 నగదు,ట్రోఫీని, టోర్నమెంట్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ.10,000 నగదు,ట్రోఫీని అందజేశారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ పాలకూరి మహేష్, పాలకూరి సాయిలతోపాటు యువకులను సన్మానించారు.

# కూసుకుంట్ల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు



**మునుగోడు, జనవరి 18 (వెలుతురు):**
ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో రావిగూడెం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుర్రం శ్రీను ఆధ్వర్యంలో వారి ప్యానెల్ లో గెలిచిన ముగ్గురు వార్డు మెంబర్లు,10 కుటుంబాలకు చెందినవారు ఆదివారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వారి నివాసంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని,బిఆర్ఎస్ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మందుల సత్యం, సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్,దోటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు.



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ జనవరి 18:**
మండలంలోని నాయకుని తండా లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్యర్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాంగా గ్రామ నాయకులు వారి విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. గ్రామ నాయకులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ విశ్వా విఖ్యాత నటసౌర్వభామ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ సర్పంచ్ పూల బిచ్యాలు నాయక్, ఉప సర్పంచ్ మోతిలాల్ నాయక్, వార్డ్ మెంబెర్ బుజ్జి లక్పతి, సక్రు నాయక్, గ్రామ నాయకులు బిచ్యా నాయక్, సేవా నాయక్, హతిరాం, స్వామి,ముని, రంగా, టైగెర్ నరసింహ, రవి, రామ, లక్ష్మా,పరేంగణ్, బాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య ప్రత్యేక పూజలు





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 18 :**
సంగారెడ్డి జిల్లా :- మౌని అమావాస్య సందర్భంగా నారాయణఖేడ్ పట్టణ కాశీనాథ్ శివ స్వాములు, సంజీరావుపేట శివ స్వాములు ఆదివారం బోరంచ మంజీరా నదిలో స్నానం ఆచరించి సంగమేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రసిద్ధి పుణ్యక్షేత్రం బోరెంచ అమ్మవారి దర్శనం చేసుకొని సాంబశివ ఆలయంలో భజన, మహా హారతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ మాఘ మాసంలో శివారాధన అత్యంత పరమ పవిత్రమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 18:**







నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వివిధ అవసరాల నిమిత్తం మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు కమిటీ అధ్యక్షులు వసీం ఖతీబ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఖేడ్ పట్టణంలోని రౌష్ని పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వసీం ఖతీబ్ మాట్లాడుతూ, విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన షకీర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం, వివాహ అవసరాల నిమిత్తం రూ.20 వేలతో పాటు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు ఎం.డి. ఫెరోజ్, అక్బర్ ఖాన్, కార్యదర్శి షారుఖ్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎం.డి. ఇషాక్ సాబ్, కోశాధికారి ముక్రం ఖాన్, ముజీబ్, ఇమ్రాన్, సలహాదారు ఇస్మాయిల్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోహీర్ మున్సిపల్ వార్డు-05లో బోరు మోటారు సమస్యకు పరిష్కారం

**- కొత్త స్టార్టర్ అందించిన బీఆర్ఎస్ నాయకుడు ఫిర్దౌస్ సర్వర్...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 18 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహీర్ పట్టణంలో కొత్తగా ఏర్పడిన మున్సిపల్ వార్డు నెం.05లో బోరు మోటారు, స్టార్టర్ గత కొంతకాలంగా తీవ్రంగా దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయి. పలుమార్లు మరమ్మతులు చేపట్టినా సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోవడంతో రోజురోజుకూ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి, వార్డు వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్డ్ వార్డుగా ఉన్న ఈ ప్రాంత ప్రజల సమస్యలను గుర్తించిన కోహీర్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఫిర్దౌస్ సర్వర్ స్పందించారు. ఆదివారం స్వయంగా చొరవ తీసుకుని బోరు మోటారుకు పూర్తిస్థాయి మరమ్మతులు చేయించడంతో పాటు, కొత్త స్టార్టర్‌ను ఏర్పాటు చేయించారు. కొత్త స్టార్టర్ అమర్చడంతో బోరు మోటారు ప్రస్తుతం సక్రమంగా పనిచేస్తుండగా, తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది. ఈ సందర్భంగా స్థానికులు ఫిర్దౌస్ సర్వర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

# 17వ వార్డుకు పదేళ్ల డ్రైనేజీ కష్టాలకు ముగింపు

**- డాక్టర్ ఎ. చంద్రశేఖర్ చొరవతో శాశ్వత పరిష్కారం..**
**- డాక్టర్ ఎ. చంద్రశేఖర్ ను సత్కరించిన 17వ వార్డు అధ్యక్షులు జమిల్ ఖురేషి, అలీ బాబా ఖురెసి, మోసిన్, ఖాజా తదితరులు...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 18 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో గత పది సంవత్సరాలుగా డ్రైనేజీ సదుపాయం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వర్షాకాలం వచ్చిందంటే చాలు మురుగు నీరు రోడ్లపై ప్రవహించడం, దుర్వాసనతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవించడం ఈ వార్డు వాసులకు అలవాటుగా మారింది. ఈ సమస్య వల్ల ఆరోగ్య సమస్యలు, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఈ సమస్యను గమనించిన 17వ వార్డు అధ్యక్షులు జమిల్ ఖురేషి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా గతంలో ఎలాంటి స్పందన రాలేదు. చివరకు జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఎ. చంద్రశేఖర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. డాక్టర్ చంద్రశేఖర్ చొరవతో ప్రారంభమైన డ్రైనేజీ పనులు ఇటీవల పూర్తికావడంతో కాలనీ వాసులు ఊరట పొందారు. పదేళ్లుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పనులు పూర్తైన సందర్భంగా ఆదివారం రోజు 17వ వార్డు అధ్యక్షులు జమిల్ ఖురేషి, అలీ బాబా ఖురెసి, మోసిన్, ఖాజా తదితరులు కలిసి జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఎ. చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య ఉన్నప్పటికీ పట్టించుకోలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి డాక్టర్ ఎ. చంద్రశేఖర్ చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కొనియాడారు. డ్రైనేజీ పూర్తయ్యడంతో ఆరోగ్య సమస్యలు తగ్గాయని, కాలనీ అభివృద్ధి దిశగా ముందడుగు పడిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# చదువుతోనే సామాజిక మార్పు - దళిత కుటుంబాన్ని దత్తత తీసుకున్న ప్రసాద్ రెడ్డి

**- అనుచందన ఐఏఎస్ చదువుకు శిక్షణ, వసతి సహా అన్ని ఖర్చులు భరిస్తానని హామీ...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 18 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి జహీరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కె. ప్రసాద్ రెడ్డి అండగా నిలిచి మానవీయతకు నిదర్శనంగా నిలిచారు. గ్రామానికి చెందిన కీర్తిశేషులు వై. చంద్రయ్య కుమార్తె వై. అనుచందన ఐఏఎస్ (xూూ) కావాలనే తన ఆశయాన్ని కె. ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించారు. అనుచందన ఐఏఎస్ చదువుకు అవసరమైన శిక్షణ, వసతి, పుస్తకాలు, పరీక్ష ఫీజులు సహా అన్ని రకాల



ఖర్చులను తానే స్వయంగా భరిస్తానని కె. ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా ఆ కుటుంబాన్ని పూర్తిస్థాయిలో దత్తత తీసుకొని, వారి జీవనోపాధికి కూడా సహకారం అందిస్తామని ప్రకటించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు తమ చదువును మధ్యలోనే వదులుకోవాల్సిన పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చదువే సమాజాన్ని ముందుకు నడిపే శక్తి అని, పేద మరియు దళిత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కె. ప్రసాద్ రెడ్డి సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ సేవాభావాన్ని ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు. అనుచందన ఐఏఎస్ సాధనకు ఈ సహకారం మార్గదర్శకంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.







# మునిసిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**- డా. చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన 40 మంది బిఆర్ఎస్ నాయకులు...**
**- కాంగ్రెస్ పార్టీలో చేర్పించిన సీనియర్ నాయకులు ఎండీ గౌస్...**

**జహీరాబాద్ వెలుతురు, జనవరి 18:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ రాజకీయాల్లో మున్సిపల్ ఎన్నికల ముందర కీలక పరిణామం చోటుచేసుకుంది. జహీరాబాద్ నియోజకవర్గ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 40 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జహీరాబాద్ పట్టణంలోని జమ్ జమ్ కాలనీ, నేతాజీ నగర్, ఫయాజ్ నగర్ ప్రాంతాలకు చెందిన 40 మంది బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ సజ్జద్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి రావడం విశేషం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. గౌస్ ప్రత్యేక చొరవతో ఈ నాయకులను మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. డాక్టర్ చంద్రశేఖర్ తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుబి మోగించి జహీరాబాద్ పట్టణంలో పార్టీ జెండాను ఎగరవేయాలని నూతన సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి

**- ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటాం...**
**- జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ...**

జహీరాబాద్ వెలుతురు జనవరి 18:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంబంధించిన పన్నెండు చెక్కులను జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మండల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. జహీరాబాద్ మండలంలోని అల్గోల్, అర్జున్ నాయక్ తాండ, ఖాసీంపూర్, హొతి (బి), సత్వార్, మల్చేల్మా తాండ, రాయిపల్లి (డి) గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం 12 చెక్కులు అందజేయగా, వీటి మొత్తం విలువ రూ.4,40,500గా ఉంది. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ,



ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా పేద, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సహకారంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మచ్చేందర్, రాజు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హీరు రాథోడ్, బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ సర్పంచులు జగదీశ్, చందర్ చవాన్, విజయ్, ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, గులాబ్ సింగ్, విజేందర్ రెడ్డి, పర్వేజ్, వీర్ శెట్టి, సహీద్ పాల్గొన్నారు. అదేవిధంగా అల్గోల్ ఉప సర్పంచ్ శ్రీమతి బుజ్జమ్మ, హొతి (బి) ఉప సర్పంచ్ విష్ణు, సత్వార్ ఉప సర్పంచ్ నాగేష్, రాయిపల్లి ఉప సర్పంచ్ స్వామిదాసు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ బక్కన్న, వైస్ అధ్యక్షులు అనిల్ కుమార్, అల్గోల్ మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ అలీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

